స్థాపితం : 1930

LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్ రైతు




సంపుటి : 78 సంచిక 11 16-3-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

# భూ వివాదాల వూబిలో చిక్కిన సిఎం!

భూ వివాదాల వూబిలో నిలువులోతున కూరుకపోతున్నది వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం. జలయజ్ఞంలో ఆకాశమంతెత్తు ఎదిగిన ఆయన ప్రతిష్ఠ, వీటి పుణ్యాన పాతాళానికి కుంచించుకపోతున్నది. అవినీతి, బంధుప్రీతి, అనుచరుల అరాచక తత్వాలకు ప్రతీకగా మారిపోతున్నది. ఇంత కాలం జరిగిన భూ వివాదాలన్నీ ఒక ఎత్తు; ఈ వారంలో వెలుగు చూసిన రెండు సంఘటనలు ఒక ఎత్తుగా పరిణమించాయి. పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు గ్రామంలో ముఖ్యమంత్రి బావమరిది రవీంద్రనాథ్‌రెడ్డి అనుచరులు రైతులను బెదరించి, భయపెట్టి, దౌర్జన్యపూరితంగా భూములు కొనుగోలు చేయడానికి ప్రయత్నించారు. ఆ మొత్తం సంఘటన పరిశీలించి చూస్తే ఒళ్లు గగుర్పొడుస్తున్నది. జానపద సినిమాల్లో రాజుగారి బావమరిది వలెనే వ్యవహరించాడు రవీంద్రనాథరెడ్డి. రాయలసీమ రాక్షసత్వం ప్రదర్శించాడు.

**బావమరిది దౌర్జన్యాలు, అనుచరుల ఆగడాలు, అంతేవాసులకు పంపకాలు**
**ముఖ్యమంత్రి ప్రతిష్ఠనే కాక కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌నే పతనం చేస్తున్నాయి**

ఏలూరుకు దగ్గరలో వుందీ గ్రామం. పశ్చిమ గోదావరి జిల్లాలోని తతిమా గ్రామాలలో వలెనే ప్రశాంతతకు నిలయం. దానిపై పడింది రవీంద్రనాథరెడ్డి కన్ను. అక్కడొక ఎరువుల ఫ్యాక్టరీ పెట్టాలనుకున్నాడట. అవి ఎటువంటి ఎరువులో దేముడికి తెలియాలి. గ్రామంలో ఒకవైపు త్రికోణాకారంలో 140 ఎకరాల భూమి వున్న ప్రదేశం వుంది. దానికి ఒకవైపు రైల్వే లైను, మరొక వైపు ద్వారకా తిరుమల వెళ్లే రోడ్డు, మూడవ ప్రక్క గుండేరు డ్రైన్ వున్నాయి. ఆ మొత్తం భూమిని స్వాధీనం చేసుకోవాలనుకున్నాడు. అదే గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా రైతులను పిలిపించారు. మంచి ధర ఇస్తే అమ్మడానికి సిద్ధమన్నారు రైతులు. రెండు నెలలపైన బేరాలు నడిచాయి. ఈలోగా పొరుగునే వున్న కొక్కురపాడు అనే వేరే గ్రామంలో రవీంద్రనాథరెడ్డి 40 ఎకరాల పొలం, ఎకరా 10లక్షల లెక్కన కొన్నాడు. జువ్వలపాళెం అనే మరొక సమీప గ్రామంలో వేరొకరు తవుడు ఫ్యాక్టరీ పెట్టడానికి ఎకరా 9లక్షలా 50వేల లెక్కన కొనుగోలు చేశారు. తమకూ ఇదే ధర ఇస్తే అమ్ముతామని బేరం పెట్టారు రైతులు. అది రవీంద్రనాథరెడ్డికి ఇష్టపడలేదు. ఎకరాకు 6లక్షల రూపాయలు మాత్రమే ఇస్తానన్నారు వారు. అది కుదరకపోయేసరికి బెదరింపులకు దిగారు. ముఖ్యమంత్రి బావమరిది మాటే ధిక్కరిస్తారా అని దబాయించారు. స్థానిక ఎమ్మార్వో వద్దకు వెళ్లి, ఆ భూమిని ప్రభుత్వం సేకరిస్తున్నట్లు ఉత్తుత్తి నోటీసులు పంపమని వత్తిడి చేశారు. ఆ మహిళా అధికారి భయపడి జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. ఇది పెద్దవాళ్లతో వ్యవహారం, మనకెందుకు అని ఆయన ఆ ఎమ్మార్వోకు నచ్చ చెప్పాడు. ఆమె నుంచి సహకారం రాకపోయేసరికి, అదే ఆఫీసులోని ఒక చిరుద్యోగిని వశ

కొరవ 13వ పేజీలో

## నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి



గౌరవనీయులైన సోదర సోదరీ Z.P.T.C., M.P.T.C. సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు మరియు ప్రజా ప్రతినిధులకు నా నమస్కారములు.

నేను నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి శాసన మండలికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్నాను. నా విజయానికి జిల్లా తెలుగుదేశం, సి.పి.ఎం. పార్టీలు మరియు ఇతర పార్టీలలోని మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు మద్దతు ఇస్తున్నారు. అది నాకు కొండంత బలాన్నిస్తుంది.

నా ధ్యేయం : అధికారం కాదు - అభివృద్ధి.
నా ఆదర్శం : పదవీ భోగం కాదు - ప్రజాసేవ
నా ఆశయం : స్థానిక సంస్థలను బలోపేతం చేయడం.

పది మందికి సేవ చేసే భాగ్యం కల్గుతుందనే ఆశతోనే స్థానిక సంస్థల సభ్యుడనైన నేను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను. ఎల్లవేళలా మీకు అందుబాటులో వుంటానని, ప్రజా సంక్షేమానికి పాటు పడతానని ప్రమాణం చేస్తున్నాను. స్థానిక సంస్థల ఓటర్లు ఆశీర్వదించి తమ అమూల్యమైన ప్రథమ ప్రాధాన్యత ఓటు 1 వేసి శాసనమండలి సభ్యునిగా నన్ను గెలిపించ ప్రార్థన.

### బ్యాలెట్ నమూనా

| అభ్యర్థి పేరు | ప్రాధాన్యత |
|---|---|
| 1. XXXXXXXXX | |
| 2. బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి Bommireddy Raghavendra Reddy | 1 |

ధన్యవాదములతో.... మీ

**బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, B.E.,**

నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి ఇండిపెండెంట్ అభ్యర్థి

సెల్ : 94412 34069, 94402 73749

పోలింగ్ తేది : 17.3.2007 పోలింగ్ సమయం : ఉ॥8గం॥ నుండి సా॥ 4గం॥ వరకు

# సణుగుడు

★ **శాసనమండలిలో అప్పటి నెల్లూరు వైభవం, ఇప్పుడు లేదు!**

★ **అవినీతిపరులను ఉరితీయడం మొదలు పెడితే, దేశంలో జనాభా సమస్య తీరిపోతుంది!**

పునరుజ్జీవం పొందబోతున్న శాసనమండలిలో నెల్లూరు జిల్లాకు ఎంతవరకు పాత్ర వుండబోతుందని పరిశీలిస్తే - సంతృప్తి కల్గడం లేదు. 1984లో రద్దయ్యే నాటికి శాసనమండలిలో నెల్లూరు వైభవం కనులకింపుగా వుండేది. ఆ సమయానికి జిల్లా నుంచి ఆరుగురు సభ్యులుండేవారందులో! ఎమ్మెల్యేలు నియోజకవర్గం నుంచి గునుపాటి రామచంద్రారెడ్డి, మాదాసు గంగాధరం; స్థానిక సంస్థల నుంచి వేమారెడ్డి రామచంద్రారెడ్డి; ఉపాధ్యాయుల ప్రతినిధిగా డి.రామిరెడ్డి; పట్టభద్రుల స్థానం నుంచి వై.సి.రంగారెడ్డి, నామినేటెడ్ కోటాలో 'జమీన్‌రైతు' శ్రీరామమూర్తి ఎమ్మెల్సీలుగా వుండేవారు. ఒక జిల్లా నుంచి ఇంతమంది సభ్యులుండే అదృష్టం నెల్లూరుకే పట్టిందానాడు. ఆ ఆనవాయితీ కొనసాగింపే కాబోలు - పార్లమెంట్‌లో అత్యధిక సభ్యులున్న జిల్లాగా నెల్లూరు పేరు పడడం, ఇప్పుడు కూడా లోక్‌సభ, రాజ్యసభలలో 9మంది నెల్లూరీయులున్నారు. వెంకయ్యనాయుడు, మధు, టి.సుబ్బరామరెడ్డి, నేదురుమల్లి జనార్ధనరెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, మేకపాటి రాజమోహనరెడ్డి, చింతామోహన్, పనబాక లక్ష్మి, ల్యాంకో రాజగోపాల్ నెల్లూరు జిల్లాకు చెందినవారే.

శాసనమండలిలో ఈసారి అటువంటి అవకాశం కన్పించడం లేదు. ఇప్పటి వరకు ఖాయమైంది స్థానిక సంస్థల నుంచి ఎంపిక కాబోతున్న సి.వి.శేషారెడ్డి మాత్రమే నెల్లూరు జిల్లా ప్రతినిధి. ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలలో నెల్లూరీయులు గెలుస్తారని కచ్చితంగా చెప్పలేక పోతున్నాము. గతంలో ఈ రెండు స్థానాలలో నెల్లూరు ఓటర్లే అధికంగా వుండేవారు. ఇప్పుడా స్థానం చిత్తూరుకు వలస పోయింది. ఒకవేళ ఈ రెండు స్థానాలూ నెల్లూరుకే దక్కినా, మండలిలో జిల్లా ప్రాతినిధ్యం మూడుతో ఆగిపోతుంది.

రాశిలోనే కాదు, వాసిలో కూడా గత వైభవం వచ్చే అవకాశం అణుమాత్రం లేదు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి శాసనమండలి ద్వారానే రెవెన్యూ మంత్రిత్వం పొంది, రాష్ట్రం మొత్తాన్ని గడగడలాడించాడు. ఎంతో గొప్ప మేధావిగా పేరు పొందిన కావలి జవహర్ భారతి లెక్చరర్ మాధవరావు శాసనమండలి చర్చలలో కీలక పాత్ర పోషించేవారు. ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత సింగరాజు రామకృష్ణయ్య శాసనమండలి ఆధారంగానే అయ్యవార్ల కోరికలు తీర్చేవారు. ఇప్పుడు ఏ స్థానం నుంచి ఎన్నిక కాబోతున్న వారికి కూడా ఆ స్థాయి లేదు. ఆ గౌరవం దక్కదు.

***

అవినీతి పరులను దగ్గరలోని స్తంభానికి వేలాడగట్టి ఉరితీయాలని ఉద్బోధించింది సుప్రీం కోర్టు. బీహార్ గడ్డి కుంభకోణంలో నిందితుడైన ఒక అధికారి బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుపుతూ ఆవేశానికి లోనైన న్యాయమూర్తి మార్కండేయ కట్జు ఈ తీవ్రమైన

## డోలేంద్ర

వ్యాఖ్య చేశారు. మరొక సీనియర్ న్యాయమూర్తి ఎస్.బి.సిన్హా కూడా అదే బెంచ్‌పై వున్నారు.

"దేశాన్ని దోచుకోవడానికి అందరూ ప్రయత్నం చేస్తున్నారు. ఈ దోపిడీ అరికట్టడానికి ఒకటే ఒక మార్గం నీ వంటి అవినీతిపరులను వీధి దీపపు స్తంభానికి వేలాడదీసి ఉరితీయడం. చట్టం మాకా అధికారం ఇవ్వలేదు కాబట్టి వూరుకుంటున్నాం కాని, లేకుంటే నీ వంటి వాడిని బహిరంగంగా ఉరి తీయడానికే ఇష్టపడతాము. అప్పుడైనా తతిమా వారు అవినీతికి పాల్పడకుండా భయపడతారు" అని వ్యాఖ్యానించారు న్యాయమూర్తులు.

చాలా అసాధారణమైన వ్యాఖ్యలివి. మామూలు జనం మాటల్లో, చర్చల్లో ఇటువంటి అభిప్రాయాలు విన్పడడం సహజం. ఏదైనా కడుపు మండించే కుంభకోణం వార్త పత్రికలలో చదివినప్పుడు, టీవి ద్వారా విన్నప్పుడు అందరిలోనూ ఇటువంటి ఆవేశమే వస్తూ వుంటుంది. నడివీధిలో ఉరితీయాలని, రాళ్లతో కొట్టి చంపాలని ఉద్రేక పడుతూ వుంటాం. కాని, సుప్రీం కోర్టు న్యాయమూర్తి హోదాలో వున్నవారు, కోర్టు బెంచ్ మీద ఆసీనులై వున్న సమయంలో అట్లా మాట్లాడడం అరుదైన విషయం. కోర్టు జరిగే సమయంలో న్యాయమూర్తులు చేసే ప్రతి వ్యాఖ్యా న్యాయాభిప్రాయంగానే పరిగణించడం సాంప్రదాయం. అందువల్ల వీటికి ఎక్కడలేని విలువ, ప్రాధాన్యత సమకూరుతున్నాయి.

ఒకరకంగా ఇది, దేశంలో పెరిగిపోతున్న అవినీతి జాడ్యాన్ని నివారించడంలో సర్వోన్నత న్యాయస్థానం సైతం వైఫల్యం చెందుతున్నదన్న నిస్సహాయతను అంగీకరించడంగా భావించాలి. న్యాయమూర్తులను ఆ నిస్సత్తువ ఆవహించడం సమంజసమే. కోర్టులనేవి చట్టాలకు అనుగుణంగా మాత్రమే నడుచుకోవాలి. వారి సర్వాధికారాలన్నీ ఈ పరిమితికి లోబడక తప్పదు. చట్టాల పరిధి దాటి తీర్పు చెప్పలేరు. కాని దురదృష్టవశాత్తు చట్టాలన్నీ అవినీతిపరులకు చుట్టాలుగా మారుతున్నాయి. రాజకీయవాదుల అవినీతిని శిక్షించే, నియంత్రించే చట్టమే లేదు మనకు. పరువు క్రింద డబ్బు మూటలతో పట్టుబడ్డ సుఖ్‌రాం, రెండు కోట్ల లంచం తీస్కున్నట్లు రుజువైన జెఎంఎం అధినేత శిబూసోరెన్, అవినీతి సామ్రాట్టులుగా ఖ్యాతికెక్కిన ఎ.ఆర్.అంతులే, లల్లూ ప్రసాద్ యాదవ్, జయలలిత, మాయావతి వంటి వారంతా క్షేమంగా పదవులనుభవిస్తున్నారు. ఎసిబి దాడిలో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన అధికారులు ఎంతోమంది నిరపాయకరంగా ప్రమోషన్లు పొందుతున్నారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల సంగతి చెప్పనే అవసరం లేదు.

ఉన్నత స్థానాలలో వుండేవారు అవినీతికి పాల్పడుతూ కూడా హాయిగా జీవించగల్గుతుండడం వల్లనే దేశంలో అవినీతి ఒక జాడ్యం వలె పాకిపోయింది. చివరకు ప్రజలు కూడా అవినీతిని సమర్థించే, సహించే స్థాయికి చేరుకున్నారు. తన కళ్ల ముందే పూటకు ఠికాణా లేని ఎమ్మెల్యేలు, మంత్రులు ఐదేళ్లు తిరిగే సరికి రాజవైభోగాలు సంతరించుకోవడం చూసి కూడా, అవి ఏ అక్రమ మార్గాలలో వచ్చాయో తెలిసి కూడా మరుసటి ఎన్నికలలో వారికే ఓటు చేస్తున్నారు. ఓటుకు రేటు కట్టి, ఆ అక్రమార్జనలో చిన్నవాటా పంచుకొని, సంతృప్తి పడుతున్నారు.

ఈ అవినీతి విషవలయాన్ని ఛేదించడం ఎవరి తరమూ కాదని అర్థమై పోయింది. ఆ నిస్పృహతోనే సుప్రీం కోర్టు అట్లా వ్యాఖ్యానించింది. వారు కోరినట్లు అవినీతి పరులందరినీ ఉరితీస్తే దేశంలో జనాభా సమస్యే వుండదు. పూర్తిగా తీరిపోతుంది.



ముఖ్యమంత్రి కన్నెర్ర చేయడంతో

# తోక ముడిచిన జిల్లా ఎమ్మెల్యేలు!

స్థానిక సంస్థల నియోజక వర్గానికి శాసనమండలి ఎన్నిక రసవత్తరంగా మారింది. తిరుగులేని మెజారిటీ వుంది కాబట్టి, నిశ్చింతగా గెలుస్తాననుకొన్న కాంగ్రెస్ అభ్యర్థి సి.వి.శేషారెడ్డి పద్మవ్యూహంలో అభిమన్యుడి వలె పోరాడుతున్నాడు. ఉరుము లేని పిడుగు వలె మద్రాసు నుంచి వూడిపడిన కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థి బి.రాఘవేంద్రరెడ్డి ఓటు కోసం నోట్లు వెదజల్లడంలో ఆల్‌టైం రికార్డు సృష్టిస్తున్నాడు. అథమపక్షం 40వేలతో బేరం మొదలు పెట్టి లక్ష రూపాయల వరకు ఇవ్వ

**కాంగ్రెస్ అభ్యర్థి సివికున్న ఓట్ల బలాన్ని నోట్లతో నిర్వీర్యం చేయను ఓటుకు లక్ష ప్రకటించాడు రాఘవేంద్రరెడ్డి.**

జూపుతున్నారాయన. ఓటుకు లక్ష రేటు పలకడం మనకు తెలిసిన చరిత్రలో ఇదే ప్రథమం. రాజకీయాలలో సంపన్నుల ప్రవేశం వల్ల తటస్థిస్తున్న అనర్థమిది.

ఈ ఎన్నిక ఇంతటి చిత్రమైన మలుపు తిరగడం వూహించని పరిణామం. ఈ నియోజక వర్గంలో ఎంపిటిసి, జెడ్‌పిటిసి సభ్యులు, మునిసిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మునిసిపాలిటీలలో సభ్యత్వం కల్గిన ఎమ్మెల్యేలు, ఎమ్పీలు ఓటర్లుగా వుంటారు. ఆ మొత్తం సంఖ్య – 796. అందులో కాంగ్రెస్ పార్టీ



నేతల హితోక్తులు బుద్ధిగా వింటున్న స్థానిక సంస్థల నియోజకవర్గం ఓటర్లు.

బలం – 437. అంటే సగానికంటే ఎక్కువ. తెలుగుదేశం పార్టీకి వున్నది 287 ఓట్లు మాత్రమే. రెండు పార్టీల మధ్య తేడా 150 ఓట్లు. ఇంత వ్యత్యాసాన్ని పూడ్చడం జరిగే పని కాదు కాబట్టి, తెలుగుదేశం పార్టీ గౌరవంగా పోటీ నుంచి ప్రక్కకు తప్పుకున్నది. సి.వి.శేషారెడ్డి పోటీలేకుండా గెల్చిపోయినట్లేనని అందరూ భావించారు. అయితే చివరి నిముషంలో రాఘవేంద్రరెడ్డి నామినేషన్ వేయడంతో పరిస్థితి తారుమారై పోయింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకరరెడ్డి, ఆనం సోదరులు తనను బలపరుస్తారనే ధైర్యంతో రంగంలోకి దిగాడాయన. మొదట మొదట వారి వైఖరి అట్లనే కన్పించింది. అటు సూర్యుడిటు పొడిచినా సి.వి.శేషారెడ్డి గెలవలేడని, తాము గెలవనివ్వబోమని రంకెలు పెట్టారు వీరు. కాని, ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి కన్నెర్ర చేయడంతో ఆ పౌరుషం పాలపొంగు వలె చల్లారిపోయింది. కంటపడితే కాల్చి మసి చేస్తామని బెదరించిన సి.వి.శేషారెడ్డినే, తమ భుజాల మీద ఎక్కించుకొని జైకొట్టక తప్పలేదు. జైజై నాయకా అంటూ కైవారాలెత్తడంతో పాటు, విందు భోజనం తిన్పిస్తున్నారు. పోలింగ్ బూత్‌లలో తమ వారనుకున్న వారందరి చేతా చూపించి మరీ ఓటు గుద్దిస్తాం అని ప్రమాణాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి మూడవ కన్ను తెరిస్తే తాము రాజకీయంగా మలమల మాడి పోతామన్న భయమే వీరిలో ఇంత మార్పుకు కారణం. ఆ పరిస్థితి వస్తుందని ముందే తెలిసి కూడా నేలవిడిచి సాము చేయచూడడం వారు చేసిన తప్పిదం. ముఖ్యమంత్రికి తాము ఆప్తులం కాబట్టి తమనేమీ అనడన్న ధీమా వుండింది వీరిలో మొదట మొదట. కాని వంగ తోటకాడ మామ అంటే కుదరదన్న తీరులో ముఖ్యమంత్రి కఠినంగా వ్యవహరించాడు. పంచాయతీరాజ్ మంత్రి జె.సి.దివాకరరెడ్డిని తన స్పెషల్ అంబాసిడర్‌గా నియమించి, గట్టి వార్నింగ్‌లు ఇప్పించాడు. తానూ స్వయంగా కళ్లు చిట్లించి, పళ్లు పటపటలాడించాడు. దానితో తోక ముడవక తప్పలేదు వీరందరికీ!

ఈ పరిణామం రాఘవేంద్రలో బెరకు పుట్టించింది. ఆయన స్థానంలో సాధారణ రాజకీయవాది ఎవరు వుండినా, తట్టాబుట్టా సర్దుకొని ప్రక్కకు తప్పుకొని వుండేవారు. కాని రాఘవేంద్ర పట్టువదలని విక్రమార్కుడి వలె, మరింత పంతంతో ఎన్నిక కొనసాగిస్తున్నాడు. ఆయనకు తెలుగుదేశం, సిపిఎం పార్టీలు తమ మద్దతు ప్రకటించాయి. వారిద్దరికీ కలిపి వున్న ఓట్ల బలం – 312 మాత్రమే. సి.వి.కి వున్న కాంగ్రెస్ ఓట్ల సంఖ్య – 437. అంటే రాఘవేంద్ర కంటే, సి.వి. 125 ఓట్ల ఆధిక్యతతో వున్నాడు. ఏ రకంగానూ ఈ తేడా పూడే అవకాశం లేదు. దానితో ఓటుకు లక్ష రూపాయల రేటు ప్రకటించాడు రాఘవేంద్ర. అంత మొత్తమంటే ఎవరికైనా నోట్లో నీళ్లూరడం సహజం. కొత్తగా వచ్చే ఓట్లకు మాత్రం దక్షిణ, తనతో వుండేవారికి ఉత్తుత్తి మాటలు చెప్తే అసలుకే ఎసరు వస్తుందని భయపడి తెలుగుదేశం, సిపిఎం ఓటర్లందరికీ



జిల్లా ఎమ్మెల్యేల సమన్వయం కోసం నెల్లూరు వచ్చిన పంచాయతీ మంత్రి దివాకర్‌రెడ్డితో కలిసి సుష్టుగా విందారగిస్తున్న కేంద్రమంత్రి పనబాక లక్ష్మి; ప్రక్కన చదువుల మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి.

40వేల నుంచి 75వేల వరకు, వారి వారి స్థాయిని బట్టి పంపకం చేశాడట. తను ఆఫర్ చేసిన రేటుకు కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో ఓటర్లు తరలి వస్తారన్నది రాఘవేంద్ర ఆశ. ఆయనలోని ఈ ఆరాటం, ఎంతైనా సరే గెలవాలి అనే పంతం చూసిన తెలుగు దేశం నేతలు, అందినంత పిండడానికి ప్రయత్నిస్తున్నారు. ఓటర్లతో పాటు తమకూ ఎంతో కొంత సమర్పించుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. "మా పార్టీ వాడు కాదు; రేపు గెలిచినా, ఓడినా మాతో వుండడు; అటువంటప్పుడు ఆయనకు ఉత్తి పుణ్యానికి ఎందుకు సేవ చేయాలి" అన్నాడొక తెలుగునేత. ఆయన అభిప్రాయం నిజమే కదా? రాఘవేంద్రను గెల్పించినంత మాత్రాన తెలుగు దేశం పార్టీకి జరిగే మేలేమీ లేదు.

ముఖ్యమంత్రి కన్నెర్ర చేయకుండా మౌనం వహించి వుంటే, ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ లభించి వుంటే ఈ

కొరవ 14వ పేజీలో


శ్రద్ధాంజలి



శ్రీ గూడూరు సుబ్బారెడ్డి
కామాక్షి ట్రావెల్స్ అధినేత, నెల్లూరు

శ్రీమతి గూడూరు లక్ష్మమ్మ

స్వయం కృషితో అభివృద్ధిలోకి వచ్చి, ఎల్లవేళలా మా ఉన్నతిని కాంక్షించిన మా చిన్నాన్న, పిన్నమ్మ

శ్రీ గూడూరు సుబ్బారెడ్డి, శ్రీమతి గూడూరు లక్ష్మమ్మ గార్ల

మరణం మాకు తీరని లోటు.

వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ.....

అశ్రునయనాలతో...

గూడూరు మాధవరెడ్డి
గూడూరు మహేష్‌రెడ్డి

# జనం మనిషి సివిని ఎమ్మెల్సీని చేద్దాం!





















పిలిస్తే పలికేవాడు,
తలిస్తే తలుపు దగ్గర నిలిచేవాడు

తనింటి తలుపులెప్పుడూ తెరిచి వుంచేవాడు
అక్కరని వెళ్తే, అర్థరాత్రి పూటైనా ఆదరించేవాడు

సామాన్యులలో ఒకడిగా కలిసిపోయేవాడు
స్థానిక సంస్థల అనుపానులు తెలిసినవాడు

శాసనమండలి నెల్లూరు స్థానిక సంస్థల స్థానం నుంచి
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న

## శ్రీ సి.వి.శేషారెడ్డి గారిని

**ప్రజాప్రతినిధులు, జడ్పీటిసి, ఎమ్పీటిసి మెంబర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు**
మీ పవిత్రమైన ఓటును ప్రథమ ప్రాధాన్యత ఓటు (1)గా వేసి
అఖండ విజయం చేకూర్చుమని అభ్యర్థిస్తున్నాము.

### బ్యాలెట్ నమూనా

| అభ్యర్థి పేరు | ప్రాధాన్యత |
|---|---|
| 1. వెంకట శేషారెడ్డి చిత్తూరు | 1 |
| 2. X X X X X X X X X | |

**పోలింగ్ తేది :**
**17.3.2007**
**సమయం**
**ఉ॥ 8గం॥ నుండి**
**సా॥ 4గం॥ వరకు**

**సి.వి. అభిమానులు**

# ఉత్తరక్రియలు




జననం
06.12.1951

మరణం
11.03.2007

## కీ॥శే॥ చిట్టమూరు విజయ కుమార్ రెడ్డి

చీఫ్ ఇంజనీరు, తెలుగుగంగ ప్రాజెక్ట్, శ్రీకాళహస్తి

నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః
నచైనం క్లేదయ న్త్యాపో, నశోషయతి మారుతః॥

(ఆత్మను ఆయుధాలు నరకలేవు, అగ్ని కాల్చలేదు, నీరు తడపలేదు, గాలి ఎండబెట్టనూలేదు.)

నిరంతరం శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిల పరుచుకుంటాం. దివి నుండి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ... మీ ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ... అశృనయనాలతో...

భార్య: చిట్టమూరు వసంత కుమారి

తండ్రి: చిట్టమూరు వీరరాఘవరెడ్డి తల్లి: చిట్టమూరు సీతారామమ్మ

తమ్ముళ్లు - మరదళ్లు
చిట్టమూరు వెంకట కృష్ణారెడ్డి కవిత
చిట్టమూరు వాసుదేవరెడ్డి మహతి

చెల్లెలు - బావ
బొమ్మిరెడ్డి విద్యావతి లేట్ సీతారామిరెడ్డి

కుమారుడు - కుమార్తె - మేనల్లుళ్ళు: చిట్టమూరు మహర్షి, చిట్టమూరు నీలోఫర్, బొమ్మిరెడ్డి హర్షవర్ధన్, బొమ్మిరెడ్డి దిలీప్

పెదనాన్నలు - పెదమ్మలు
చిట్టమూరు రామిరెడ్డి లేట్ శకుంతలమ్మ
లేట్ చిట్టమూరు చిన్నపరెడ్డి శ్రీదేవమ్మ

చిన్నాన్నలు - చిన్నమ్మలు
చిట్టమూరు వెంకటశేషారెడ్డి కృష్ణవేణమ్మ
చిట్టమూరు హరిశ్చంద్రారెడ్డి సులోచనమ్మ
చిట్టమూరు గోపాలకృష్ణారెడ్డి వజ్రావతమ్మ

చిన్నాన్న కుమారులు - కోడళ్లు: చిట్టమూరు నిరంజన్‌రెడ్డి - హరిత; చిట్టమూరు వెంకటరెడ్డి - సుగుణ

చిట్టమూరు మరియు ముంగమూరు కుటుంబ సభ్యులు, రాజవోలు గ్రామం, A.S. పేట మండలం, నెల్లూరు జిల్లా.

**పెద్దకర్మ :** తేది 21.03.2007 బుధవారం నెల్లూరులోని మా స్వగృహము ఫ్లాట్ నెం.404, మైత్రి హోమ్స్, శ్రీనగర్ కాలని, మినిబైపాస్‌రోడ్డు, నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

# బొకేలు అందాల బహుమతులు

పూలన్నా, పూలతో చేసిన వస్తువులన్నా ఇష్టపడని వారు వుండరు. కాలానికి అనుగుణంగా పలురకాల పూలు మార్కెట్‌లో దొరుకుతుంటాయి. గతంలో పూలను మాలగా కట్టి విక్రయించడం, పూలచెండ్లు అమ్మకాలు సాగించేవారు. అయితే కాలంతో పాటు పూల వాడకంలోనూ మార్పులు దకేసేందుకు, సన్మానాలు చేసేందుకు గతంలో పూలమాలలను వినియోగించేవారు. ఇప్పుడు పూలమాలల స్థానంలో ఇస్తున్న పూలబొకేలకు మంచి డిమాండ్ ఏర్పడింది. స్టైల్‌గా, చూడగానే ఆకట్టుకొనేలా వుండే బొకేలకు, ఫ్లవర్ బాస్కెట్‌లను అవసరమైన ప్రతి ఒక్కరూ కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా దొరికే వాటన్నింటిని పేర్చి బొకేలుగా, బంచ్‌లుగా తయారు చేసి అమ్ముతున్నట్లు ట్రంకురోడ్డులో హనీ ఫ్లోరిస్ట్ నిర్వాహకులు చంద్ర చెప్పారు. గతంలో కంటే బొకేలు కొనుగోలు చేసేవారి సంఖ్య పెరిగిందంటున్నారు. ఆయా వ్యక్తుల అభిరుచులకు అనుగుణంగా వారు కోరినట్లు వివిధ సైజుల్లో బొకే



వచ్చాయి. నిద్ర లేచించి మొదలు దేవుని పూజ నుంచి శుభకార్యాలు, అభినందనలు తెలిపేందుకు, అలంకరణకు పలురకాల పూలను వినియోగిస్తుంటారు. పూలను విడిగా అమ్మేవారు వీటి అమ్మకాల్లో మార్పులు తీసుకొచ్చారు. పూలతో చేసే ఫ్లవర్ బొకేలు, ఫ్లవర్ బాస్కెట్‌లు, ఫ్లవర్ బంచ్‌లకు మంచి ఆదరణ వుంది. వివాహాలు, ఇతరత్రా శుభకార్యాలు, శుభాకాంక్షలు అం గులాబీలు, సంపెంగ, బంతి, చామంతి, హైబ్రిడ్ బంతిపూలతో పాటు బెంగుళూరు నుంచి వివిధ రకాల పూలను దిగుమతి చేసుకొంటున్నారు. జరబెరా, ఆస్టర్స్, వైట్‌డైస్, ఎల్లోడైస్, గోల్డెన్ రోజ్, బ్లూడైస్ రకాల రంగురంగుల పూలు కాలంతో సంబంధం లేకుండా ఎప్పుడైనా మార్కెట్‌లో దొరుకుతున్నాయి. విడివిడి పూలను, ఆకులను బెంగుళూరు నుంచి దిగుమతి చేసుకొని లను తయారు చేసి అందిస్తున్నట్లు చెప్పారు. బొకేలు ఇరవై రూపాయల నుంచి ఆరు వందల రూపాయల వరకు ధర పలికేవి నెల్లూరులో దొరుకుతున్నాయి. పెళ్లిళ్ల సందర్భంగా కార్లకు బొకేలకు ఉపయోగించే రకరకాల పూలతో అందంగా అలంకరించడం చేస్తున్నారు. ఈ పద్ధతిని పలువురు ఇష్టపడుతున్నారు.

# సోడా... సోడా... జయరాం సోడా

శీతల పానీయాలు తాగనివారు, అవంటే తెలియని వారు ఎవరూ వుండరు. వేసవిలో దప్పికను తీర్చుకొనేందుకు కూల్‌డ్రింక్స్ తాగడం పరిపాటి. చిన్నాపెద్దా అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ కూల్‌డ్రింక్స్ తాగుతుంటారు. మార్కెట్‌లో రకరకాల పేర్లతో, రకరకాల రుచుల్లో కూల్‌డ్రింక్స్ దొరుకుతున్నాయి. అయినా గోలిసోడాను కొట్టగలిగే కూల్‌డ్రింక్ ఇంకా రాలేద



నాలి. నెల్లూరులో సోడాకు కేరాఫ్ అడ్రస్ జయరాం సోడాషాపు అంటే అతిశయోక్తి కాదు. నెల్లూరు నగరంలో ఎన్ని కూల్‌డ్రింక్ షాపులు వెలసినా, ఎన్ని ఐస్‌క్రీమ్ పార్లర్లు, జ్యూస్ సెంటర్లు వెలసినా 'జయరాం సోడాషాపు' అంటే జిల్లాలో తెలియని వారు వుండరు. దాదాపు డెబ్బయి సంవత్సరాల నుంచి మార్కెట్‌లో అంతర్జాతీయ కంపెనీలు ఉత్పత్తి చేసే కూల్‌డ్రింక్స్‌కు ధీటుగా సొంతంగా సంప్రదాయ పానీయాలను తయారు చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. 1938లో రత్నస్వామి మొదలియార్ మొదటగా తన తండ్రి పేరు మీద జయరాం సోడా షాపును గాంధీబొమ్మ వద్ద పూరిగుడిసెలో పెట్టారు. పెట్టినప్పటి నుంచి జిల్లాలో పలు కూల్‌డ్రింక్ షాపులున్నా సోడా అంటే జయరాం సోడా షాపులో తాగాల్సిందే అన్నంతగా సోడాలు రుచిగా శుచిగా అందుబాటులో వుంచారు. లైం జ్యూస్, నిమ్మకాయ సోడా, జింజర్ సోడా అప్పట్లో ఢిల్లీ నుంచి దిగుమతి అయ్యే లవ్‌లీ అనే కూల్‌డ్రింక్‌ను జయరాం సోడాషాపులో అమ్మేవారు. ఎన్ని వున్నా ప్రత్యేకత గోలీసోడాదే. నీటికి సమపాళ్లలో గ్యాస్ నింపి తయారు చేసే ఈ గోలీసోడా తాగితే దప్పిక తీరుతుందనేది వినియోగదారుల నమ్మకం. ఎక్కడెక్కడి నుంచో, దూర ప్రాంతాల నుంచి నెల్లూరుకు వచ్చిన వారు జయరాం సోడా షాపుకు వచ్చి సోడా తాగి వెళ్లాల్సిందే. అంతటి పేరు ప్రఖ్యాతులు

తారువ 14వ పేజీలో

ప్రమాణ స్వీకార మహోత్సవానికి విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు





డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి
ముఖ్యమంత్రివర్యులు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి
మాజీ ముఖ్యమంత్రి, ఎమ్.పి విశాఖపట్నం

శ్రీ నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ
ప్రాథమిక విద్యాశాఖ మంత్రి

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి
జిల్లా పరిషత్ ఛైర్మన్

శ్రీ ఎం.రవిచంద్ర
జిల్లా కలెక్టర్



కోవూరు ఎమ్మెల్యే శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గారి ఆశీస్సులతో
కోవూరు సహకార చక్కెర కర్మాగారం చెరకు అభివృద్ధి మండలి (CDC) ఛైర్మన్‌గా
11.03.2007 తేది జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన నాయకులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా అధికారులకు,
రైతు సోదరులకు మరియు జర్నలిస్టులకు

నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

కోవూరు షుగర్‌ఫ్యాక్టరీని ప్రగతి పథంలో నడపడానికి అహరహం కృషి చేస్తానని
ఈ సందర్భంగా ప్రమాణం చేస్తున్నాను..

జక్కంరెడ్డి కృష్ణారెడ్డి
(CDC) ఛైర్మన్, కోవూరు షుగర్ ఫ్యాక్టరి

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి
శాసనసభ్యులు, కోవూరు

# నేను ప్రేమించలేదు



గోపిక ఇంతవరకు 30 చిత్రాల్లో నటించింది. ఈ విషయమై వివరిస్తూ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఇన్ని చిత్రాల్లో నటించానంటే నాలో ప్రతిభ వుందనేగా అర్థం. సినిమాల్లో నటించే హీరో, హీరోయిన్లు యవ్వనంలో వుంటారు. వీరిద్దరూ కలిసి కొన్ని పాటల్లో, సన్నివేశాల్లో మరీ దగ్గరగా వుండి నటించాల్సి వస్తుంది. ఇద్దరి మధ్య సన్నివేశాలు పండితే ఇక ప్రేమలో పడిపోయినట్లు ప్రచారం మొదలవుతుంది. మీకో వాస్తవం చెప్పనా... అనవసరంగా పేర్లు జత చేస్తున్నారన్న కారణంగానే మంచి సినిమాలను కూడా వదులుకున్నాను. ఫిబ్రవరి 14 చిత్రంలో ముందు నేనే నటించాల్సింది. కానీ హీరో భరత్‌తో లింకు పెడుతున్నారని వదులుకొన్నాను. అమ్మాయిలమని అందరూ భయపెట్టేస్తే ఎలానంటుంది గోపిక.

# ప్రభాస్‌కు పీపీ... ఢుం... ఢుం!



చిత్రపరిశ్రమలో చదువుకొన్న వారున్నా గుడ్డిగా మూఢ నమ్మకాలు పాటించే వారే మనకు ఎక్కువగా తారస పడతారు. సినిమా టైటిల్ దగ్గర నుంచి సినిమాకు పనిచేసే లైట్‌బాయ్స్ వరకు అందరినీ, ఏరికోరీ ఎంచుకుంటారు. హీరో ప్రభాస్‌కు ఛత్రపతి తర్వాత వచ్చిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. వివి వినా యక్ దర్శకత్వం వహించిన 'యోగి' ఆశించినంతగా ఆడకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర మనస్తాపానికి లోనయ్యారు. ప్రభాస్ విజయానికి లోపాల్ని సరిచేసేందుకు అతడి కుటుంబ సభ్యులు జ్యోతిషుల చుట్టూ తిరిగారు. జ్యోతిషులు ప్రభాస్‌కు పెళ్లయితే విజయాలు సొంతమని చెప్పేసరికి, కుటుంబ సభ్యులు పెళ్లికూతురు వేటలో పడ్డారు. భీమవరానికి చెందిన వ్యాపారస్తుని కుమార్తెను జోడిగా ఎంపిక చేశారు. త్వరలో ప్రభాస్ వివాహం జరగబోతోంది. సో... ప్రభాస్ సక్సెస్‌ఫుల్ హీరో అవుతాడన్నమాట.

# లావై పోతున్న మీరాజాస్మిన్



గుడుంబాశంకర్ చిత్రంలో మీరా జాస్మిన్‌ను పొగుడుతూ హీరో పవన్ కళ్యాణ్ పాడే 'చిట్టి నడుమునే చూస్తున్నా' పాట చూసి జనమంతా విస్తుపోయారు. కారణం ఈ సినిమాలో మీరా నడుము ఎంత సన్నగా వుందో అందరికీ కనపడుతుంది. ఎప్పుడూ స్లిమ్‌గా కనిపించక పోయినా చూసేందుకు ముద్దుగా, బొద్దుగా వుండడంతో మీరాజాస్మిన్ ఇంతకాలం నెట్టుకొచ్చింది. గుడుంబాశంకర్ వచ్చి రెండేళ్లు గడిచిపోయాయి. ఇప్పుడీమె మరింత బరువు పెరిగింది. నడుము కొలత మరింత ఎదిగింది. ఈ మధ్య వచ్చిన 'మహారథి' సినిమాలో ఈ సంగతి బాగా స్పష్టమయ్యింది. భారీ హీరోయిన్లకు తెలుగులో అవకాశాలు వుండవనేది చాలాసార్లు రుజువయ్యింది. గతంలో సౌందర్య వంటి తారలు మంచి స్థితిలో వుండి కూడా బరువు పెరగడం వల్ల అవకాశాలు కోల్పోయారు. ఇప్పుడు మీరా చేతిలో ఒక్క తెలుగు సినిమా కూడా లేకపోవడంతో ఆమె పనై పోయిందని అందరూ భావిస్తున్నారు. లావయ్యి మీరాజాస్మిన్ అవకాశాలు పోగొట్టుకొంది.

# చీర కట్టడం కష్టం

మధుమాసం ఫేమ్ పార్వతి మెల్టన్‌కు రెండు మూడు తెలుగు చిత్రాలు చేతిలో వున్నాయి. మెల్టన్ పుట్టిందీ పెరిగిందీ అంతా అమెరికాలోనే. నాట్యాన్ని అక్కడే నేర్చుకొంది. తెలుగు సంస్కృతికి తగ్గట్టు చీరకట్టుకోను ఆమె నానా తిప్పలు పడుతుంది. నేనెప్పుడూ ఎక్కువగా పాశ్చాత్య వేష



ధారణలో కనిపించినా నాకు చీరంటే ఎంతో ఇష్టం. కాని చీరకట్టు చాలా కష్టంగా వున్నట్లు చెప్పుకొచ్చింది మెల్టన్. ఈ సమస్యను త్వరలో అధిగమిస్తానంటుంది.

# షిర్డిసాయి మహిమతో శివాజి



సూపర్‌స్టార్ రజనీకాంత్ సరసన 108 రోజులు శివాజీ షూటింగ్‌లో గడుపుతానని తాను కలలో కూడా ఊహించలేదంది హీరోయిన్ శ్రియ. నేను సాయిబాబా భక్తురాలిని. నాకు 'శివాజీ'లో ఛాన్స్ రావడం బాబా ఇచ్చిన కానుకగానే భావిస్తున్నానంది. తెలుగులో నేను సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌నే. కాని తమిళంలో నేను నటించిన రెండు చిత్రాలు పెద్దగా ఆడలేదు. అందుకే కాస్త భయపడ్డా. అసలే తమిళుల్లో పట్టింపులు ఎక్కువని విన్నాను. కాని శివాజీలో నటించడం మొదలెట్టాక లెక్కలేనన్ని ఆఫర్లు వచ్చాయి. రజనీ సార్‌తో నాలా 108 రోజులు కలిసి పని చేసిన హీరోయిన్ ఎవరూ వుండరేమో? ఆయన సూపర్‌స్టార్ అయినా చిన్న నటీనటులతో కూడా జాలీగా... ఫ్రెండ్లీగా వుండే విశిష్ట వ్యక్తి అని చెప్పుకొచ్చింది శ్రియ.


## సిటీ కేబుల్ సూపర్ తంబోల

జమీన్‌రైతు

జమీన్‌రైతు,
సిటీ కేబుల్
(ఎసిఎన్‌టివి ఛానల్)

సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు సూపర్ తంబోల గేమ్ ప్రసారమౌతుంది!

ఫుల్ హౌస్‌కు బహుమతి
కలర్ టివి



మూడు 'రో'లకు మూడు బహుమతులు
'టాప్ రో' విజేతకు సెల్‌ఫోన్
'మిడిల్ రో' విజేతకు ఇన్‌స్టెంట్ వాటర్ హీటర్
'బాటమ్ రో' విజేతకు గిఫ్ట్ ఓచర్

ఈ గేమ్‌లో పాల్గొనడం చాలా సులభం. జమీన్‌రైతు వారపత్రికతో పాటుగా లభించే గేమ్ కూపన్ సేకరించండి. ప్రతి టిక్కెట్‌పైన సీరియల్ నంబరు, గేమ్ ఆడవలసిన తేది వుంటాయి. టివి ఛానల్‌లో యాంకర్ ప్రకటించే నంబర్లను మీ దగ్గరున్న టిక్కెట్‌లోని నంబర్లతో పోల్చుకోవాలి. ఆమె చెప్పిన నంబరు మీ టిక్కెట్‌లో వుంటే - పెనాతో గుర్తు పెట్టండి! ఇట్లా గుర్తు పెట్టిన నంబర్లు ఒక వరుసకు సరిపోతే - ఒక 'రో' పూర్తి అయినట్లు లెక్క; మొత్తం మూడు వరుసలలోని నంబర్లకు సరిపోతే, ఫుల్ హౌస్ గెల్చుకున్నట్లు లెక్క. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తి కాగానే 2332399 నంబరుకు ఫోన్ చేసి, మీ టిక్కెట్ నంబరు చెప్పాలి. ఎవరు ముందుగా ఫోన్ చేస్తే వారికే బహుమతి. 'రో' లేదా ఫుల్ హౌస్ పూర్తికాక మునుపే ఫోన్ చేస్తే - కంప్యూటర్‌లో ఆ విషయం తెలిసిపోతుంది. తప్పడు సమాచారం ఇచ్చిన టిక్కెట్లు బహుమతికి అనర్హమౌతాయి. అందువల్ల ఆ పొరపాటు చేయవద్దు. తతిమా వివరాలు టిక్కెట్ వెనుకవైపు వున్నాయి.

జమీన్‌రైతు వార పత్రికలో మాత్రమే టిక్కెట్లు లభిస్తాయి.



ఏ దేశ మేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం



జమీన్‌రైతు
పాఠకులకు
ప్రత్యేక కానుక
NIPPO
Radium Torch

డెబ్బయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 31-3-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది! చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

## జిల్లా ఎమ్మెల్యేలు

5వ పేజీ కొరవ

ఓటుకు లక్ష నినాదం ఫలించి వుండేది. ఇప్పుడా పరిస్థితి కన్పించడం లేదు. ఆయన నేరుగా ఎంపిటిసిలకు, వారి బంధువులకు ఫోన్లు చేసి డబ్బిస్తానని ఆశ పెడుతుండడంతో, వారు ప్రలోభ పడిపోతారేమోనని ఎమ్మెల్యేలు భయ పడ్తున్నారిప్పుడు. ఈ ప్రలోభాల నుంచి ఎవరి మనుషులను వారు కాపాడు కునేందుకు తంటాలు పడ్తున్నారు.

పంచాయతీ మంత్రి దివాకరరెడ్డి 14, 15 తేదులలో నెల్లూరులో విస్తృతంగా పర్యటించారు. అందరు ఎమ్మెల్యేలకు జాగ్రత్తలు చెప్పారు. తప్పు చేస్తే, సరిద్దుకోలేరని హెచ్చరించారు. స్వతంత్రుడైన ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడిని కూడా కాంగ్రెస్ ప్రవాహంలో కలిపేశాడు. ఆయనకు ఆనం సోదరుల నుంచి వస్తున్న ఇబ్బందులు ఇక వుండవని నమ్మబలికారు. మీరు ఓటు వేస్తున్నది సి.వి.శేషారెడ్డికి కాదు, వై.ఎస్.రాజశేఖర రెడ్డికని మర్చిపోవద్దని జాగ్రత్త చెప్పారు. వీలైతే ఎవరి ఓటు వారు చూపించి వెయ్యాలని, పోలింగ్ తర్వాత సిఎం ఓట్లను చెక్ చేస్తాడని చెప్పి వెళ్లారు.

ఈ హెచ్చరికల ఫలితమో లేక మరేదైనా కారణమో తెలియదు కాని ప్రస్తుతానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ ఏకత్రాటి మీద నడుస్తున్నారు. ఆ ఐక్యత ఫలిస్తే సి.వి.శేషారెడ్డి గెలుపు నల్లేరు మీద బండినడక; రాఘవేంద్ర నోట్ల ఎర ఫలిస్తే మాత్రం చిక్కులు తప్పవు.

## అధిష్టానం

13వ పేజీ కొరవ

ష్టానం ప్రోత్సాహం వల్లనే ఆయన ఆటలు సాగుతున్నాయని ముఖ్యమంత్రికి కూడా సందేహం కల్గింది. ఈ నెలాఖరులో అసెంబ్లీ సమావేశాల ముగింపు తర్వాత మంత్రివర్గ విస్తరణ చేపట్టక తప్పని పరిస్థితి వుంది వై.ఎస్.కు. కత్తి మీద సాముతో సమానమైన ఆ విస్తరణ తదనంతర పరిణామాలు ఆయన రాజకీయ భవితవ్యాన్ని నిర్దేశించబోతాయి.

## పెరల్స్

7వ పేజీ కొరవ

కొంటున్న దృష్ట్యా డిపాజిట్‌దారులు అక్కడకు వెళ్లి స్వాధీనం చేసుకొనే విషయమై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మార్కెట్‌లో ప్రస్తుతం జరుగుతున్న మోసాలు దృష్టిలో పెట్టుకొని పెరల్స్ ఖాతాదారులయ్యే ముందు నెల్లూరీయులు అన్ని విషయాలను తెలుసుకొని జాగ్రత్త పడాల్సి వుంది. లేకుంటే కష్ట పడి, కూడబెట్టి కట్టే డిపాజిట్ల గల్లంతయ్యే అవకాశముంది.

## ఆదాల పిఏ తలబిరుసు!

మంత్రులకైనా, శాసనసభ్యులకైనా ప్రభుత్వ, ప్రయివేటు పిఏలు సమర్థులు కాకపోతే నాయకులు అనవసరంగా చిక్కుల్లో పడతారు. ప్రజల చేత శాపనార్థాలు తింటారు. పిఏలు చేసే పని పెద్దగా లేకపోయినా ఎమ్మెల్యే కోసం వచ్చిన ప్రజలను పలుకరించి వారి సమస్యలు తెలుసుకొని, సానుకూలంగా స్పందించాలి. సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి పిఏగా పనిచేస్తున్న రెవెన్యూ వుద్యోగి రత్నం, ఎమ్మెల్యే కొలువు కూటంలో పెద్దవారికి తప్ప తతిమా వాళ్ల వైపు చూడడం లేదు. ఆయన ఫోన్‌లో చెప్పే సమాధానం కూడా మెటికిరిచినట్లుంది. ఎమ్మెల్యే పదిమందికి పనికొచ్చే పిఏను పెట్టుకోకపోతే పార సంబంధాలు దెబ్బతినడం ఖాయం.

## కలకలం రేపిన మేకపాటి వ్యాఖ్యలు

అవినీతికి ఆమడదూరంలో వుండి, అభివృద్ధి పనులెన్నో చేస్తున్న తనను విమర్శించడమేమిటని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ కార్యకర్తల్లో కలకలం రేపాయి. ఉదయగిరిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్ల వేయించను 60 కోట్లు ఖర్చు పెడుతున్నాం. సాగునీటి కోసం 60 కోట్లు, తాగునీటి కోసం 70 కోట్లు వ్యయపరచనున్నాం. 30 కోట్ల రూపాయలతో పక్కా ఇళ్లు కట్టించాను. గతంలో ఏ ఎమ్మెల్యే అయినా ఇన్ని పనులు చేశాడా అని మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యే అభివృద్ధి పనులు చేయించడానికి విరివిగా నిధులు విడుదల చేయిస్తున్న మాట నిజమే అయినా పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకుల వ్యవహార శైలిని మాత్రం ప్రజలు ఈసడించుకొంటున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గ్రహించి గ్రామాల్లో తిరగడం మొదలు పెడితే సమస్యలన్నీ సర్దుబాటవుతాయి.

## రంగడికి తప్పని కరెంటు కష్టాలు!

నెల్లూరీయుల ఆరాధ్యదైవం తల్పగిరి రంగనాయకుల స్వామికే కరెంటోళ్లు షాక్ ఇచ్చారు. ఇది విద్యుత్ ప్రసారంతో ఇచ్చిన షాక్ కాదు. విద్యుత్ ప్రసారం ఆపి ఇచ్చిన షాక్. రంగడి బ్రహ్మోత్సవాలు ఈసారి కొత్త కొత్త షోకులతో జరిగాయి. స్వామి వారికి కొత్త రథం సమకూర్చారు. రంగడిని చూడను పెద్ద సంఖ్యలో భక్తులొస్తున్నారు. బంగారు గరుడ సేవ రోజు ఇసుక వేస్తే రాలని జనం. స్వామి నగరోత్సవానికి బయలుదేరే సమయంలో విద్యుత్ ప్రసారం ఆగిపోయింది. 9.30 నుంచి పది గంటల వరకు దేవాలయం, చుట్టుప్రక్కల ప్రాంతాలంతా చిమ్మచీకటి. భక్తులు హడలి పోయారు. రంగడి మీదే భారం వేశారు. బందోబస్తులో వున్న పోలీసులకు బీపి పెరిగింది. కాని ట్రాన్స్‌కో అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. దేవస్థానం అధికారులు జనరేటర్‌ను తీసుకొచ్చి పెట్టి సరఫరా పునరుద్ధరించే వరకు భక్తులతో పాటు రంగడు చిమ్మ చీకట్లో గడపక తప్పలేదు. రంగడికి ట్రాన్స్‌కో అధికారుల మూలంగా ఎన్ని కష్టాలు. రంగ... రంగా!

## రైతులను మోసం చేస్తున్న దళారులు

వెంకటగిరి ప్రాంత రైతులను ధాన్యం కొనుగోలు చేసే దళారులు మోసపుస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేస్తున్న దళారులు సొంత కాటాలు తెచ్చుకొంటున్నారు. ఈ కాటాలో చిన్న మతలబు చేసి బస్తాకు ఐదు కిలోలు అదనంగా బరువు తూగేట్లు చేస్తున్నారు. దీనిమూలంగా ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు నష్టపోతున్నారు. దళారులు చేస్తున్న మోసాన్ని ఆపడంలో తూనికలు కొలతల శాఖాధికారులు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

## జయరాం సోడా

9వ పేజీ కొరవ

పొందారు రత్నస్వామి మొదలియార్. రత్నస్వామి మొదలియార్ కూల్‌డ్రింక్ షాపు నిర్వహించడంతో పాటు నగరంలోని దర్గామిట్టలో రాజరాజేశ్వరి దేవస్థానాన్ని నిర్మించారు. రత్నస్వామి తర్వాత ఆయన కుమారులు రత్నం బాలకృష్ణ, సుందరరాజు, జయరాం, కృష్ణమూర్తులు తమ తండ్రి స్థాపించిన కూల్‌డ్రింక్ షాపునే నిర్వహిస్తూ కూల్‌డ్రింక్స్‌లో తమ షాపుకుండే పేరు ప్రఖ్యాతులను కాపాడుకొంటూ నాణ్యతలో, రుచిలో రాజీ పడకుండా కూల్‌డ్రింక్స్‌ను తయారు చేస్తున్నారు. జయరాం సోడాషాపు పెట్టి డెబ్బయి సంవత్సరాలు గడుస్తున్నా సోడాతో పాటు సుగంధపాలు, సుగంధవాటర్, పన్నీర్ సోడా, రోజ్‌మిల్క్ ద్రాక్ష జ్యూస్, జింజర్ సోడాలను ఎక్కడా దొరకని విధంగా తయారు చేసి అందిస్తూ నెల్లూరీయుల అభిమానం పొందుతున్నారు.


**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT :: NELLORE**

**I.A.No: 685/2005 :: O.S.No:67/2002**

Bondili Venku Bai alias Venkamma... Petitioner / Plaintiff

VS

1.Pala Vani and others... Respondents / Proposed Defendants

**NOTICE**

To, R1, Pala Vani W/o. Srinivasulu Reddy Door No:8, Vijaya Lakshmi Puram, Ambathur, Chennai
R2, Kamatham Manasa, minor rep. by Guardian Mother Kamatham Uma C/o Madhusudhan Reddy, Kodandarama puram, Buchireddy Palem (Mandal), Nellore District.
R3, Kamatham Sujathamma W/o Narayana Reddy, Door No:8, Vijaya Lakshmi Puram, Ambathur, Chennai

**NOTICE to R1, R2, R3**

The above named petitioner filed petition to add you as defendants to the above suit O.S.No:67/02. The petition is posted to your notice on 23.3.2007 to attend this Honourable Court at 10.30 AM to say your objections failing which the matter will be decided exparty. Please take notice.

**I.V.Rama Sastry, B.Com., B.L.,**
Advocate for the Petitioner / Plaintiff, Nellore



## శుభాకాంక్షలు






మాకు ఆత్మీయులు, మా సోదర సమానులు

**శ్రీ జక్కంపూడి కృష్ణారెడ్డి గారు**

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సిడిసి ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి

**మా హృదయ పూర్వక శుభాకాంక్షలు**


జక్కంరెడ్డి కృష్ణారెడ్డి
సిడిసి ఛైర్మన్, కోవూరు షుగర్ ఫ్యాక్టరీ


పిచ్చిపాల శ్రీనివాసులురెడ్డి
కాంగ్రెస్ నాయకులు


ఎల్లసిరి పురంధర్‌రెడ్డి
కోవూరు


శివారెడ్డి శ్రీనివాసులురెడ్డి
కోవూరు




శ్రీ గోవుల పిచ్చిరెడ్డి గారు

## సంస్మరణ సభ

**శ్రీ గోవుల పిచ్చిరెడ్డి గారి సంస్మరణ సభ**

తేది 18.03.2007 ఆదివారం సాయంత్రం 4 గం॥లకు

ప్రాంగణం : సంఘమిత్ర విద్యాలయం, భక్తవత్సలనగర్, నెల్లూరు.

అందరికీ ఇదే మా ఆహ్వానం

భార్య: గోవుల శకుంతలమ్మ

కుమార్తెలు - అల్లుళ్లు: గోవుల లీలావతి - కోడూరు రవీంద్రరెడ్డి
జె.నిర్మల - జె.సి.యస్. అమర్‌నాథ్
జక్కా శేషమ్మ - జక్కా శివకుమార్‌రెడ్డి

మనుమలు, మనుమరాండ్రు: సూర్య, చైతన్య, స్రవంతి, ప్రదీప్ కిరణ్

# ఆ ఒక్కరూ ఎవరని అందరిలో గుబులు!

ఎమ్మెల్సీల నియోజకవర్గం నుంచి శాసనమండలికి జరిగే ఎన్నికలలో ఒక అదనపు అభ్యర్థి రంగంలో మిగలడం అన్ని పార్టీల వారిలోనూ గుబులు పుట్టిస్తున్నది. ఈ నియోజక వర్గం నుంచి 31 మందిని శాసనమండలికి ఎన్నుకోవాలి. ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి ఏ పార్టీకి ఆ పార్టీ అందుకు తగినంత మందిని మాత్రమే నిలబెట్టి వుంటే పేచీ వచ్చేది కాదు. నికరంగా అభ్యర్థులను గెల్పించే సంఖ్య పోను, అదనంగా మిగిలిన ఓట్లను కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్ని పార్టీలూ ప్రయత్నించడంతో ఎన్నిక గందరగోళంలో పడింది. మొత్తం 31 స్థానాలకు 32 మంది అభ్యర్థులు రంగంలో వున్నారిప్పుడు. అంటే ఎవరో ఒకరు ఓడిపోక తప్పదన్నమాట. ఆ ఒక్కరూ ఎవరన్నదే ఇప్పటి సమస్య.

కాంగ్రెస్, సిపిఐ, మజ్లిస్‌లు కలిసి పోటీ చేస్తున్నాయి ఈ ఎన్నికలలో! తమ అదనపు ఓట్లను తతిమా రెండు పార్టీలకూ సర్దింది కాంగ్రెస్. తెలుగుదేశం పార్టీకి 4గురు ఎమ్మెల్యేలను గెల్పించుకోను బలం వుంది. కాని ఆ పార్టీ ఐదుగురు అభ్యర్థులను నిలబెట్టింది. టిఆర్ఎస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలు, బిజెపి నుంచి ఒకరు, స్వతంత్రులు కొందరు కలిసి బిసి నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను రంగంలో దింపారు. జ్ఞానేశ్వర్ - కోట్లకు పడగలెత్తిన కుబేరుడు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వేల కోట్ల రూపాయలు సంపాదించినవాడు. తెలుగుదేశంలో వుంటూ రంగారెడ్డి జిప ఛేర్మన్‌గా పనిచేశాడు. ఆ పార్టీ బిసి నేత దేవేంద్రగౌడ్‌తో సరిపడక బయటకు వచ్చేశాడు. తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టిన టిఆర్ఎస్, బిజెపి ఎమ్మెల్యేలకు తలా కోటి రూపాయల లెక్కన కానుకలిచ్చాడట ఆయన. శాసన మండలి సభ్యత్వానికి ఇంత భారీ నజరానా చెల్లించడం అరుదైన విషయం.

ఇప్పుడు పోటీ అనివార్యమైంది. ఒకరికి ఓటమి తప్పదని తేలిపోయింది. ఆ ఒక్కరూ ఎవరన్నది సమస్య. ఆ దురదృష్టం తమను వెంటాడుతుందేమోనన్న భయం కాంగ్రెస్ అభ్యర్థులలో అధికంగా కన్పిస్తున్నది. కె.ఆర్.ఆమోస్, ఇంద్రసేనారెడ్డి, యాదవరెడ్డి వంటి అభ్యర్థులు ముఖ్యమంత్రితో సంబంధం లేకుండా, నేరుగా అధిష్టానం నుంచి టిక్కెట్లు తెచ్చుకున్నారు. తమకు ఓట్ల విషయంలో అపకారం జరుగుతుందేమోనన్నది వీరి భయం. కాంగ్రెస్‌లో ప్రస్తుత ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీ టిక్కెట్లు తెచ్చుకొన్న కొందరికి జిల్లాలలో పేచీలున్నాయి. ఆ కక్షతో తమను దెబ్బతీస్తారని ఆ కోవకు చెందిన వారి అనుమానం. గుంటూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సుభానికి; మహమ్మద్ జానికి ఉప్పులో నిప్పు. ఇప్పుడు జానికి ఎమ్మెల్సీ టిక్కెట్ వచ్చింది. ఆయనకు భయం కల్గడం సహజం కదా?

ఈ ప్రమాదాలను నివారించడానికి ముఖ్యమంత్రి ఏ వ్యూహం అనుసరిస్తారోనని అందరూ చూస్తున్నారు. ఒక్కొక్క అభ్యర్థికి, ఎమ్మెల్యేలను కేటాయించే సమయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవలసి వస్తున్నది. కె.ఆర్.ఆమోస్ వంటివారు ఇప్పటికే ముఖ్యమంత్రిని కలిసి తమ భయాలు వ్యక్తం చేశారు.

తెలుగుదేశం మాత్రం తమాషా చూస్తున్నది. తాము నిలబెట్టిన ఐదవ అభ్యర్థిని గెలిపించుకునే ఓట్ల బలం వారికి లేదు. కాంగ్రెస్ అసంతృప్తవాదులు తమకు సహాయం చేస్తారన్నది వారి వ్యూహం. అట్లని వారేమీ ఎమ్మెల్యేల కొనుగోలుకు బేరాలు చేయడం లేదు. అంత డబ్బు తమ వద్ద లేదని చెప్పున్నారు. గెలిస్తే సంతోషం, ఓడితే పోయేదేమీ లేదన్నది వారి అభిప్రాయం. పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు వారి చేత ఐదవ అభ్యర్థిని ఉపసంహరింప జేయడానికి లోపాయికారీ ప్రయత్నం చేశాడు. మజ్లిస్ పార్టీ నేతలను చంద్రబాబు వద్దకు రాయబారం పంపారు. అయితే ఆయన ఒప్పుకోలేదు. మీ కాంగ్రెస్‌లోనే ఒకరిని తగ్గించుకోండి అని చెప్పి పంపించాడు.

## జగన్ అసహానం

దెందులూరు గ్రామంలో కడప మేయర్ రవీంద్రనాథ్‌రెడ్డి అనుచరుల దౌర్జన్యాలు; హైదరాబాదు శివార్లలో నూకారపు సూర్య ప్రకాశరావు ప్రభుత్వ భూమి ఆక్రమణల వంటి సంఘటనలపై ముఖ్యమంత్రి కుమారుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రమైన అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తున్నది. రవీంద్రనాథ్‌రెడ్డి వంటివారు దురాశతో ఒడిగడుతున్న దురాగతాల వల్ల తమ కుటుంబ ప్రతిష్ట మంటగలిసి పోతున్నదని చిరాకు పడ్తున్నాడట ఆ యువకుడు. గతంలో కడప జిల్లాలో జరిగిన ఉపాధ్యాయ నియామక పరీక్షల అవకతవకలకు కూడా ఇటువంటి దురాశే కారణమని కోపగించుకొని, ముఖ్యమంత్రి చేత అత్యవసరంగా విచారణకు ఆదేశింప చేసింది జగనేనని చెప్తారు. ఆ దర్యాప్తులో విస్మయకర వాస్తవాలు బయట పడ్డాయి. అయితే దొంగలందరూ తమ వారేనని తేలడంతో, కేసును ప్రక్కదారి పట్టించారు అధికారులు. పరీక్షా పత్రాలు తారుమారు చేసిన, చేయించిన వారిని వదలిపెట్టి; వారికి డబ్బిచ్చిన అమాయక అభ్యర్థులను జైలులో పెట్టించారు. అంటే లంచం తీసుకొన్నవాడు నిర్దోషి, ఇచ్చినవాడు దోషి అని భావించిందన్న మాట ప్రభుత్వం.

కనీసం ఇప్పుడైనా అటువంటి తప్పు జరగకుండా చూడాలని; ఈ సంఘటనపై దర్యాప్తు జరిపించి రవీంద్రనాథ్‌రెడ్డి తప్పు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రికి సలహా ఇచ్చారట.


**జమీన్‌రైతు**

పొగతోట, నెల్లూరు - 524 001

ఫోన్: 0861 - 2327354

సెల్: 98489 66190

**చందా**

సంవత్సరానికి రూ.200లు

విదేశాలకు రూ.1000లు



గురుబ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః॥

గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ఎందరినో తీర్చిదిద్ది వారి అభ్యున్నతికి కారకులైన గురువు గారు **డా॥ వై.వి.రామిరెడ్డి** గారికి మీ అమూల్యమైన ప్రథమ (1) ప్రాధాన్యతా ఓటువేసి గెలిపించవలసిందిగా ప్రార్థన.



**డా॥ Y.V.రామిరెడ్డి**
M.A., M.Sc., MEd., Ph.d.,
తూర్పు రాయలసీమ
ఉపాధ్యాయ నియోజక వర్గ అభ్యర్థి

| క్రమసంఖ్య | పేరు | ప్రాధాన్యత |
|---|---|---|
| 11 | డా॥ వై.వి.రామిరెడ్డి Dr.Y.V.RAMI REDDY | 1 |

సూటింగ్స్, షర్టింగ్స్ & జెంట్స్ రెడీమేడ్స్‌పై
**15%** స్పెషల్ డిస్కౌంట్
ఈ పేపరు కటింగ్ తెచ్చినవారికి మాత్రమే డిస్కౌంట్ ఇవ్వబడును.
ఈ అవకాశం 31-3-2007 తేది వరకు మాత్రమే.
**విమల్ జంక్షన్**
కాపువీధి, నెల్లూరు. ☎ 2309199

**అశ్రునివాళి**



స్నేహశీలి, సౌమ్యశీలి, సహనశీలి,
ఆదర్శ రైతుగా, అజాత శత్రువుగా
అందరికీ తాను ఆత్మబంధువుగా
ఎందరినో ప్రభావితం చేసిన కృషీవలుడు
మాకు అత్యంత ఆప్తుడు, ఆత్మీయుడు
**యర్రం చిన్నపోలిరెడ్డి** గారి
మేదరమెట్ల గ్రామం, ప్రకాశంజిల్లా.
ఆకస్మిక మరణానికి చింతిస్తూ ...
వారి ఆత్మశాంతికై ప్రార్థిస్తూ .....

కె.సాయిమోహన్‌రెడ్డి

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06



# ఉత్తరక్రియలు



శ్రీ ఆళ్ల రామచంద్రారెడ్డి, Retd. DEE.
Nellore Municipality
జననం:15-7-1938 మరణం: 7-3-2007

మా ఉన్నతికి కృషి చేసిన మార్గదర్శి, పూజ్యనీయులు మా తండ్రి గారైన

## శ్రీ ఆళ్ల రామచంద్రారెడ్డి గారు

తేది 7.3.2007 పరమ పదించినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
వారి పవిత్రాత్మకు సదా శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...

**పెద్దకర్మ: తేది 17-3-2007 శనివారం**
**ఉదయం 10.30 గం॥**

డోర్ నెం.24-2-737, దర్గామిట్ట, సరస్వతినగర్, నెల్లూరులోని
మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

అశ్రునయనాలతో...

భార్య : ఆళ్ళ శేషమ్మ కుమారుడు : ఆళ్ళ రాజశేఖర్‌రెడ్డి
M.S (USA)

కోడలు : శాంతి B.D.S (USA)

కుమార్తెలు - అల్లుళ్ళు

ఆలూరు అనూరాధ - రఘునాథ్‌రెడ్డి (గోపి)
కలువాయి అనితారాణి - వెంకట కృష్ణారెడ్డి
రేవనూరు రాజేశ్వరి - చంద్రశేఖర్‌రెడ్డి

మనుమలు - మనుమరాండ్రు

# ఉత్తరక్రియలు



శ్రీ గూడూరు సుబ్బారెడ్డి (బుజ్జిరెడ్డి) గారు
కామాక్షి ట్రావెల్స్ అధినేత, నెల్లూరు



శ్రీమతి గూడూరు లక్ష్మమ్మ గారు

మా ఇంటి ఇలవేల్పులు, మా తల్లిదండ్రులు

## శ్రీ గూడూరు సుబ్బారెడ్డి గారు, శ్రీమతి గూడూరు లక్ష్మమ్మ గారి

మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్లు : డా॥ గూడూరు సురేష్‌రెడ్డి, M.D. - డా॥ ప్రతిమ, M.D.
U.S.A U.S.A
గూడూరు సతీష్‌రెడ్డి - సునీత

కుమార్తె : ధర్మవరపు సుమిత్ర
మరియు
మనుమలు, మనుమరాండ్రు

**ఉత్తరక్రియలు :** తేది 17.03.2007 శనివారం ఉ॥ 10.గం॥లకు నెల్లూరు శాంతినగర్‌లోని మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.